W W W.EPAPER.MAHADAILY.COM

ANN తెలుగు

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

19-6-2025





## మంత్రి పొంగులేటి పర్యటన

రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం కూసు మంచి మండలంలో పర్యటిస్తున్నట్లు ఖమ్మం క్యాంప్ కార్యాలు ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4గంటలకు మండలం లోని నరసింహుల గూడెం నుంచి గైగొళ్ళపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు.

04



06

## వర్షాలు రాకా.. వ్యాపారాలు లేక

### విత్తన దుకాణాలు వెలవెల

వర్షాలు కురవడం లేదు.. జూన్ మాసం మూడవ వారం కొనసాగుతున్నప్పటికీ పాలేరు నియోజకవర్గంలో వర్షాలు కురవలేదు. అక్కడక్కడ, అప్పుడప్పుడు చిరు జల్లులతో కూడిన వర్షం పడింది. కానీ సాగుకు సరిపడా వర్షం పడకపోవడంతో రైతులు నిరాశతో ఉన్నారు. పంటల సాగు పూర్తిగా నిలిచిపోయింది. ఎక్కడ కూడా రైతులు పంటలను సాగు చేయడం లేదు. పూర్తిగా నిస్పృహలతో ఉండిపోయారు.



05

## మారెమల్ల మృతి పట్ల దత్తాత్రేయ సంతాపం

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు తీరని లోటు

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రస్తుత భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు మారెమల్ల సుబ్బారావు మృతి పట్ల హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ తన ప్రగాఢ సంతాపం తెలియజేసారు. మారెమల్ల సుబ్బారావు జనసంఘ్ కాలం నుండి సిద్ధాంత నిబద్ధతతో పార్టీ అభ్యున్నతికి కృషి చేశారని, ఎమర్జెన్సీ సమయంలో జైలు జీవితాన్ని గడిరని, వారు నిస్వార్థంగా సేవలందించారని వారి అకాల మృతి తనను తీవ్ర బాధకు గురిచేసిందని దత్తాత్రేయ పేర్కొన్నారు.

# కరెంటు అంటేనే కాంగ్రెస్

- దేశంలోనే తొలిసరిగా విద్యుత్ ఉద్యోగులకో కోటి బీమా
- రైతుల ఉచిత విద్యుత్ కుపడాదికి రూ.11,500 కోట్లు
- 108 మాదిరిగానే 1912 విద్యుత్ అంబులెన్స్ సేవలు ప్రారంభం
- డిప్యూటీ సీఎం భట్టి

## 10 ఏళ్ల టీఆర్ఎస్ పాలనలో ఒక్క యూనిట్ విద్యుత్ లేకపోతోయ్!



ఖమ్మం, మహా

రాష్ట్ర విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని, విద్యుత్ అంటేనే కాంగ్రెస్ అని, కాంగ్రెస్ అంటేనే కరెంటు అని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లూ గర్జించారు. బుధవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, టీ.జి. ఎన్.పి.డి. సి.ఎల్. సిఎండి కె. వరుణ్ రెడ్డి లతో కలిసి విద్యుత్ అంబులెన్స్ లను ఆవిష్కరించి, విద్యుత్ ఉద్యోగుల హెల్త్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ వరదల సమయంలో ఎవరు ఊహించని వేగంతో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చేసిన సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

03



# నిబంధనల ప్రకారం పకడ్బందీగా గురుకులాల నిర్వహణ

## డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు

- గ్రామీణ ప్రాంతాలలో నూతన బస్సు రూట్ సర్వీస్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
- గురుకులాల్లో మంజూరైన సీట్లను పూర్తి స్థాయిలో నింపాలి
- ప్రతి గురుకులంలో తప్పనిసరిగా దోమల మెష్ జాలి ఏర్పాటు చేయాలి
- గురుకులాలను రెగ్యులర్ గా ఉన్నతాధికారులు తనిఖీ చేయాలి
- రవాణా శాఖల మంత్రితో కలిసి సమీక్షించిన డిప్యూటీ సిఎం

**ఖమ్మం,మహా:** ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం పక్కాగా గురుకులాలను నిర్వహించాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి అధికారులతో వివిధ పథకాలపై రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి సమీక్షించారు. గురుకులాల నిర్వహణ, స్టడీ సర్కిల్ పని తీరు, గ్రామీణాభివృద్ధి శాఖ, రవాణా శాఖ, విద్యుత్ శాఖ పని తీరు, చేపట్టిన అభివృద్ధి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సంబంధిత అధికారులు వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గురుకులాల పాఠశాలల ప్రారంభం నాటికి పిల్లలకు అవసరమైన పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులు పంపిణీ చేయాలని, దీనికి అవసరమైన నిధులు ముందుగానే విడుదల చేయడం జరిగిందని అన్నారు. సరైన వసతులు లేని గురుకులాల భవనాలను అవకాశం ఉన్నచోట ప్రత్యామ్నాయ భవనాలకు మార్చేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. గురుకుల పాఠశాలల్లో పిల్లలకు దోమలు కుట్టి ఇబ్బంది పడటానికి వీలు లేదని, ప్రతి గురుకులంలో పూర్తి స్థాయిలో మెష్ జాలీ లు ఏర్పాటు చేయాలని అన్నారు. హాస్టల్స్ లో అవసరమైన మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని అన్నారు. 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని అన్నారు. కామన్ డైట్ ప్రోగ్రాం సంబంధించి షెడ్యూల్ తప్పనిసరిగా డిస్ ప్లే చేయాలని అన్నారు. జిల్లాలో కలెక్టర్, అదనపు కలెక్టర్, ఉన్నతాధికారులు, స్థానిక ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు గురుకులాలను రెగ్యులర్ గా తనిఖీ చేయాలని, దీనికి సంబంధించి షెడ్యూల్ తయారు చేయాలని అన్నారు. గురుకులాల పరిసరాల్లో పండ్ల మొక్కలను పెద్ద స్థాయిలో పెంచాలని, దీనివల్ల పచ్చదనం పెరగడంతో పాటు విద్యార్థులకు కూడా పౌష్టికాహారం అందుతుందని అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో కోటి మొక్కల వరకు పెంచుతున్నామని అన్నారు. ప్రతి మొక్క మీద ప్రభుత్వం కనీసం 300 రూపాయల వరకు ఖర్చు చేస్తుందని, ఒక జిల్లాలో సంవత్సరానికి 300 కోట్లు ఖర్చు చేస్తున్నామని అన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సర్వైవల్ పై శ్రద్ధ పెట్టాలని అన్నారు. గతంలో నాటిన మొక్కలలో ఎన్ని బ్రతికాయో వాస్తవిక రిపోర్ట్ అందించాలని అన్నారు.

# మునిగేపల్లిలోని పత్తి చేలను పరిశీలించిన మండల అగ్రికల్చర్ ఏఓ



**(కూసుమంచి, మహా):** కూసుమంచి మండలంలోని మునిగేపల్లి గ్రామంలో పత్తి పంటను మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పత్తి పంట ప్రస్తుతం 10 రోజుల నుండి 20 రోజుల దశలో ఉందని, ఈ దశలో అంతర కృషి ద్వారా కలుపును నివారించవచ్చని సూచించారు. అంతరకృషి చేయడానికి వీలు లేని చోట అందుబాటులో ఉన్న  కలుపు మందులను వినియోగించి సమర్థవంతంగా కలుపును నివారించవచ్చని తెలియజేశారు. పత్తి చేలో గడ్డి జాతి కలుపు ఉన్నట్లయితే ఫినోక్సోప్రాప్ ఇథైల్ 300 మిల్లీలీటర్లు లేదా క్విజాలోఫాప్ ఇథైల్ 5 % 400 మిల్లీలీటర్లు ఎకరానికి చొప్పున పిచికారి చేయాలి. వెడల్పాకు కలుపు ఉన్నట్లయితే పైరితయోబాక్ సోడియం 1% 250 మిల్లీలీటర్లు కలుపు మొక్కలు పూర్తిగా తడిచే విధంగా పిచికారి చేయాలి. ఒకవేళ గడ్డి జాతి మరియు వెడల్పాకు కలుపు రెండూ ఉన్నట్లయితే పరితయోబ్యాక్ సోడియం 6% మరియు క్విజలోఫాప్ ఇథైల్ 4% ఎకరానికి 400 నుండి 500 మిల్లీమీటర్ల చొప్పున పిచికారి చేయాలి. అదేవిధంగా ప్రతి 20 రోజులకు ఒకసారి అంతరకృషి చేయడం వల్ల కలుపును సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు. కలుపు మందులు వాడే సమయంలో భూమిలో తగినంత తేమ ఉండే విధంగా చూసుకోవాలి. కలుపు నివారణ చేసిన అనంతరం ఎకరానికి 30 కేజీల యూరియా మరియు 15 కేజీల పొటాష్ ఎరువులను మొక్క మొదలు భాగంలో కొంచెం దూరంలో వేసినట్లయితే ప్రత్తి మొక్కలు సమర్థవంతంగా ఉపయోగించుకుంటాయని తెలిపారు. అనంతరం దండెల వెంకటేశ్వర్లు అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో కొత్తగా మొక్కలు నాటిన ఆయిల్ పామ్ పంటను సందర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రవీందర్ ,సౌమ్య మరియు రైతులు పాల్గొన్నారు.

# దళిత మహిళలపై దాడికి పాల్పడిన వ్యక్తులను అరెస్టు చేయలి

**కామేపల్లి,జూన్ 18:** మహా,కామేపల్లి మండల పరిధిలోని పింజరమడుగు గ్రామంలో దళిత మహిళలపై దాడులకు పాల్పడి కులం పేరుతో దూషించిన దోషులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని ఎంఎస్ పీ ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పింజరమడుగు గ్రామంలో దాడిలో గాయపడిన చిప్పలపల్లి శ్రీనివాసరావు, ఆనంద్, లతో పాటు దాడిలో గాయపడిన మహిళలను బుధవారం ఎమ్మార్పీఎస్ జిల్లా సంఘం ఆధ్వర్యంలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. నాయకులు దౌర్జన్యంతో దళితులపై దాడులు చేయటం సరైన విధానం కాదని అన్నారు. మరోసారి దళితులపై దాడి చేయాలంటే భయపడే విధంగా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. .పోలీస్ అధికారులు తక్షణమే విచారణ చేపట్టి దోషులను అరెస్టు చేయాలని,లేనియెడల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, సీనియర్ నాయకులు పగిడిపల్లి ప్రభాకర్, మామిడాల మోహన్ రావు, ఆదూరి ప్రసాద్, సింగరేణి మండలం నాయకులు, ఆదెర్ల రాములు, ఉపేందర్, అంజయ్య, నాగేంద్ర బాబు, శ్రీనివాస్,పాలె మదు, నాయకులు, కార్యకర్తలు బాధితులు తదితరులుపాల్గొన్నారు





# కరెంటు అంటేనే కాంగ్రెస్

**10 ఏళ్ల టీఆర్ఎస్ పాలనలో ఒక్క యూనిట్ విద్యుత్ లేకపోతోయ్!**

- దేశంలోనే తొలిసరిగా విద్యుత్ ఉద్యోగులకో కోటి బీమా
- రైతుల ఉచిత విద్యుత్ కుపడాదికి రూ.11,500 కోట్లు
- 108 మాదిరిగానే 1912 విద్యుత్ అంబులెన్స్ సేవలు ప్రారంభం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**ఖమ్మం, మహా:** రాష్ట్ర విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని, విద్యుత్ అంటేనే కాంగ్రెస్ అని, కాంగ్రెస్ అంటేనే కరెంటు అని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లూ గర్జించారు. బుధవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, టీ.జి. ఎన్.పి.డి. సి.ఎల్. సిఎండి కె. వరుణ్ రెడ్డి లతో కలిసి విద్యుత్ అంబులెన్స్ లను ఆవిష్కరించి, విద్యుత్ ఉద్యోగుల హెల్త్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ వరదల సమయంలో ఎవరు ఊహించని వేగంతో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చేసిన సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యుత్ శాఖలో పారదర్శకత తీసుకొని వచ్చిందని, విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు సమయం కేటాయిస్తామని అన్నారు.

## రైతులకో వరం
## 24 గంటల విద్యుత్

రాష్ట్రంలోని 29,000 పైగా పంపు సెట్లకు 24 గంటల విద్యుత్‌ను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. దీనికిగాను ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖకు రూ.11,500 కోట్లు చెల్లిస్తోందని తెలిపారు. "రైతు విత్తనానికి నీరు %-% అది మేం ఇచ్చే కరెంటు ద్వారా వస్తోంది. ఇది మేం గౌరవంగా చూస్తున్న బాధ్యత" అన్నారు. అదేవిధంగా 200 యూనిట్ల వరకు అర్హులైన కుటుంబాలకు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నామని, దీనివల్ల 50.71 లక్షల కుటుంబాలు లబ్ధిపొందుతున్నాయని వెల్లడించారు. వారిపట్ల ప్రభుత్వం రూ.2,293 కోట్లు చెల్లిస్తోందన్నారు. రాష్ట్రంలోని 29,018 ప్రభుత్వ విద్యాసంస్థలకు విద్యుత్ సరఫరాకు రూ.198 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. మొత్తంగా ప్రతి సంవత్సరం ఉచిత విద్యుత్ పథకాలకుగాను రూ.13,992 కోట్లు విద్యుత్ సంస్థలకు చెల్లిస్తున్నామని స్పష్టం చేశారు.

## 1912 విద్యుత్ అంబులెన్స్
## దేశానికే ఆదర్శం

వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు '1912 విద్యుత్ అంబులెన్స్' సేవలను ప్రారంభించినట్టు తెలిపారు. "విద్యుత్ సరఫరాలో సమస్యలు ఎదురైతే, 1912కి కాల్ చేస్తే కొద్ది నిమిషాల్లోనే ఇంజనీరు, లైన్మన్, ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ పరికరాలతో కూడిన అంబులెన్స్ మీ చెంతకు వస్తుంది" అని వివరించారు. ఈ సేవలు రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులో ఉండనున్నట్లు చెప్పారు. ఇది 108 తరహాలో తయారు చేసిన మొబైల్ రెస్పాన్స్ యూనిట్ అని, ఎటువంటి వర్షం, అర్ధరాత్రి అయినా సరే ఉద్యోగులు సేవలలో ఉండేలా చర్యలు తీసుకున్నామని వివరించారు.

## ఉద్యోగులకు కోటి
## ప్రమాద బీమా

విద్యుత్ సిబ్బందికి దేశంలోనే ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా కోటి రూపాయల ప్రమాద బీమా అందించామన్నారు. విధుల్లో భాగంగా ప్రమాదాలు ఎదురైనప్పుడు ఈ బీమా వారిని కాపాడుతుంది. "లైన్‌మెన్లు చేసే సేవలు అసాధారణం, వారిని ప్రాణాలతో కాపాడడమే మా తొలి ప్రాధాన్యత" అన్నారు. భద్రతా చర్యలకు సంబంధించిన ప్రోటోకాల్స్‌ను లైన్‌మెన్ స్థాయి వరకు తీసుకెళ్లామని తెలిపారు. ఉద్యోగులకు సమస్యలు ఉంటే చెప్పుకునే అవకాశం ఉండేలా అధికారులు, తానేనూ ఎప్పుడూ అందుబాటులో ఉంటానని భట్టి స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సామాన్యుల జీవన ప్రమాణాలు పెరిగేందుకు విద్యుత్ శాఖ పని తీరు కీలకమని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఆకాంక్షలకు అనుగుణంగా విద్యుత్ శాఖ సిబ్బంది వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్.ఈ. ఇనుగుర్తి శ్రీనివాసాచారి, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు డిమాండ్‌కు
## ముందస్తు ప్రణాళిక

విద్యుత్ అవసరాలు విస్తరిస్తున్న నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నివేదిక ప్రకారం, రాష్ట్రంలో 2029-30 నాటికి 26,299 మెగావాట్ల డిమాండ్, 2034-35 నాటికి 33,773 మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటుందని తెలిపారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం 'న్యూ గ్రీన్ ఎనర్జీ పాలసీ-2025' రూపొందించిందని, లక్ష కోట్ల రూపాయల విలువైన ఉత్పత్తి ఒప్పందాలు కుదిర్చుకున్నామని వెల్లడించారు. 2029-30 నాటికి 20,000 మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకుని ప్రణాళికలు అమలు చేస్తోంది.



మహా పత్రిక
ANN తెలుగు




## గ్రామీణ వైద్యుడు ఫరూక్ సేవలు మరువలేనివి

**కామేపల్లి జూన్, 18-మహా:** ముచ్చర్ల పరిసర గ్రామాల ప్రజలకు గ్రామీణ వైద్యుడు ఫరూక్ చేసిన సేవలు మరువలేనివని కోలా లక్ష్మణరావు అన్నారు. ఇటీవల మృతి చెందిన గ్రామీణ వైద్యుడు ఫరూక్ సంతాప సభ ముచ్చర్లలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన అనంతరం పలువురు అభిమానులు మాట్లాడారు. అనారోగ్యంతో వైద్యశాలకు వస్తే తమకు మెరుగైన సేవలు అందించడంతోపాటు ఆరోగ్యం కుదుటపడేంతవరకు భరోసా కల్పించేవారని అన్నారు. ఆయన ఆకస్మిక మరణం తమను ఎంతో ఆవేదనకు గురిచేసిందని కొందరు కన్నీటి పర్యంతమయ్యారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తులు వీరబాబు, ఫక్రుద్దీన్, సైదులు, లాలు, నాగేశ్వరావు, పుల్లయ్య, రామయ్య తదితరులు పాల్గొన్నారు

## రేపు కూసుమంచి మండలంలో మంత్రి పొంగులేటి పర్యటన



**కూసుమంచి, మహా:** రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం కూసుమంచి మండలంలో పర్యటిస్తున్నట్లు ఖమ్మం క్యాంప్ కార్యాలు ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4గంటలకు మండలంలోని నరసింహులగూడెం నుంచి గైగొళ్ళపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేయనున్నారు. అలాగే సాయంత్రం 4.30గంటలకు పూరియా తండా నుంచి బోడియాతండా వరకు బీటీ రోడ్డు, 5గంటలకు పోచారం టూ చింతలతండా బీటీ రోడ్డు, 5.30గంటలకు పోచారం గ్రామంలో సీసీ రోడ్లకు , రాత్రి 6గంటలకు కూసుమంచిలో సీసీ రోడ్లకు, రాత్రి 6.30గంటలకు రావిచెట్టు తండా వరకు నూతనంగా మంజూరైన బీటీ, సీసీ రోడ్ల నిర్మాణాలకు శంఖుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరుకావాలని కోరారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి



**కూసుమంచి, జూన్ 18, మహా :** మండలవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈనెల 3 నుంచి 26 వరకు కొనసాగే రెవెన్యూ సదస్సులు గురువారం కూసుమంచి, లాల్ సింగ్ తండా రెవెన్యూ గ్రామంలో మండల తహసీల్దార్ రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. కూసుమంచి, గంగబండతండా, గుర్వాయిగూడెం, ధర్మతండా పంచాయతీలకు చెందిన రైతులకు కూసుమంచి రైతు వేదికలో తహసీల్దార్ రవికుమార్ ఆధ్వర్యంలో, లాల్ సింగ్ తండా, సంధ్యతండా పంచాయతీల్లోని రైతులకు లాల్ సింగ్ తండా పంచాయతీ ఆఫీస్ వద్ద నయబ్ తహశీల్దార్ కరుణశ్రీ ఆధ్వర్యంలో ఈ రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఆయా గ్రామాల నుంచి రైతులు భారీగా తరలిరావడంతో రెవెన్యూ సదస్సులకు అనూహ్య స్పందన లభిస్తోంది. భూమి సమస్యలు ఉన్న ఆయా గ్రామాలకు చెందిన రైతులు పెద్దసంఖ్యలో రెవెన్యూ సదస్సులకు వచ్చి దరఖాస్తు చేసుకుంటున్నారు. ఏళ్ళ తరబడి ఎదురు చూస్తున్న రైతన్నల భూ సమస్యలకు ఇప్పటికైనా ఫుల్ స్టాప్ పడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నిర్వహించిన సదస్సులో తహసీల్దార్ రవికుమార్, సిబ్బందితో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలవ్యాప్తంగా రెండు టీంలుగా ఏర్పడి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. తహసీల్దార్, ఇతర ఆఫీస్ సిబ్బంది కొంతమందితో ఒక టీం, డిప్యూటీ తహసీల్దార్, సిబ్బందితో రెండవ టీంగా ఏర్పడి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు.

# డీసీఎం భట్టితో వాకిటి శ్రీహరి భేటీ



**ఖమ్మం, మహా:** ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకిటి శ్రీహరి బుధవారం ఖమ్మం క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరికి డిప్యూటీ సీఎం శుభాకాంక్షలు తెలియజేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రిగా నియామకమైన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి గారిని కలిశానని, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారు ఖమ్మం పర్యటనలో ఉన్నారని తెలుసుకొని హైదరాబాద్ నుంచి వచ్చి మర్యాద పూర్వకంగా కలిశానని క్యాంపు కార్యాలయంలో జిల్లా ఇంచార్జి మంత్రి మీడియా ప్రతినిధులకు తెలిపారు. త్వరలో ఖమ్మం జిల్లాకు సంబంధించిన ముగ్గురు మంత్రులతో సంప్రదించి ఒక తేదీ ఖరారు చేసుకుని, జిల్లా సమీక్షా సమావేశం నిర్వహిస్తానని తెలిపారు. అంతకుముందు ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు వాకిటి శ్రీహరిని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లు మర్యాదపూర్వకంగా కలిసి, పూల మొక్కలు అందజేసి స్వాగతం పలికారు.

## శాంతి చర్చలు జరిపి ఆపరేషన్ కంగారును నిలిపివేయండి

**నేలకొండపల్లి, జూన్ 18 మహా:** మావోయిస్టులను కాల్చి చంపే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలి అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్నాటి భాను ప్రసాద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కర్నాటి కృష్ణయ్య భవనం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.... ఆపరేషన్ కగార్ పేరుతో ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాలు మావోయిస్టులను ఎన్కౌంటర్ల పేరుతో చంపేస్తున్నారని ఆరోపించారు. మావోయిస్టును అంతం చేయడం కాదు, వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మావోయిస్టులు కేంద్రంతో చర్చలు జరుపుతాం, శాంతియుతంగా సమస్యను పరిష్కరిద్దాం, ఆయుధాల విషయాన్నీ కూడా చర్చిద్దాం అంటూ కేంద్రా ప్రభుత్వానికి లేఖలు రాశారని గుర్తు చేశారు. ఒకవైపు విప్లవ పార్టీ చర్చలకు సిద్ధమని కాల్పుల విరమణ పాటిస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం మాత్రం తుపాకితోనే పరిష్కరిస్తామనడం హేయమైన చర్య అని అన్నారు. ఇది మావోయిస్టుల సమస్య కాదని ఆదివాసులందరిది అని తెలిపారు. అటవీ ప్రాంతాల్లో సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టడం కోసం ఆదివాసులకు అండగా నిలబడుతున్న మావోయిస్టులను నిర్మూలించడమే కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుంది అని తెలిపారు. అడవుల్లోని ఖనిజ సంపదను వనరులను కార్పోరేట్లకు దోచి పెట్టే ఆపరేషన్ కగారును ఆపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ మండల కౌన్సిల్ సభ్యులు పాలపాటి అశోక్, కాశ బోయిన అయోధ్య, చిర్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను వెంటనే చెల్లించాలి



**నేలకొండపల్లి, జూన్ 18 మహా:** ఉపాధ్యాయుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ను వెంటనే చెల్లించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు...2024 మార్చి నుంచి పదవీ విరమణ పొందిన వారికి ఇప్పటి వరకు బెనిఫిట్స్ ను చెల్లించకపోవటం దారుణం అన్నారు. దీని వలన రిటైర్మెంట్ ప్రణాళికలు దెబ్బతింటున్నాయని అన్నారు. విద్యార్థుల సంఖ్య ను బట్టి ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అవలంభించే ఆర్థిక విధానాల వలన ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బదులు పడుతున్నారని అన్నారు. పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు. ప్రభుత్వం తీరు వలన పదవీ విరమణ పొందిన వారు అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కట్టా పద్మ, అరవిందకుమార్, మండల అధ్యక్ష, కార్యదర్శులు జ్యోతి, టి.గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఊరికో బస్సు... ఇంటికో దీపం

# నినాదంతో పని చేస్తున్నాం

## డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు

- గ్రామీణ ప్రాంతాలను కలుపుతూ నూతన ఆర్టీసీ రూట్ లను ప్రతిపాదించాలి
- మహిళల ఉచిత బస్సు ప్రయాణం కొరకు ఆర్టీసీకు 6210 కోట్ల చెల్లింపు
- మధిర పట్టణంలో 10 కోట్ల రూపాయలతో చేపట్టిన నూతన బస్ స్టాండ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సిఎం.



**మధిర, మహా:** ఊరికో బస్సు... ఇంటికో దీపం అనే నినాదంతో పని చేస్తున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు మధిర పట్టణంలో 10 కోట్ల రూపాయలతో చేపట్టిన బస్ స్టాండ్ నిర్మాణ పనులకు, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ 1987 లో మొదలైన మధిర డిపో అంచెలంచెలుగా ఎదిగిందని అన్నారు. 1978 లో మర్రి చెన్నారెడ్డి నాయకత్వంలో ఊరికి ఒక బస్సు ఇంటికి ఒక దీపం అనే స్లోగన్ తో ప్రభుత్వం ఏర్పాటు జరిగిందని అన్నారు. ఆర్టీసీని ప్రజా ప్రభుత్వం ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటుందని, గత పాలకుల వివక్షను అధిగమిస్తూ నేడు ఆర్టీసీ బాగు పడుతుందని అన్నారు. సామాన్యులకు రవాణా సౌకర్యం కల్పించే వేదిక ఆర్టిసి మాత్రమేనని అన్నారు. 10 సంవత్సరాల గత ప్రభుత్వ పాలనలో ఆర్టీసీ తీవ్రంగా నష్టపోయిందని, రవాణా శాఖ మంత్రివర్యులు చేసిన కృషి ఫలితంగా నేడు లాభాల బాట పట్టిందని అన్నారు. మహిళలు ఎక్కడికి వెళ్లినా ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యం ఆర్టీసీ బస్సులలో కల్పించామని అన్నారు. ప్రజా ప్రభుత్వం 6210 కోట్ల రూపాయలను మహిళల బదులు ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని అన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చర్యలు తీసుకుంటుందని, అందులో భాగంగా మధిర పట్టణంలో ఆధునిక వసతులతో బస్టాండ్ నిర్మించేందుకు 10 కోట్ల రూపాయలు మంజూరు చేసిన రవాణా శాఖ మంత్రికు డిప్యూటీ సీఎం కృతజ్ఞతలు తెలిపారు. డీజిల్ తో నడిచే బస్సుల నుంచి ఎలక్ట్రిక్ బస్సులకు క్రమ పద్ధతిలో ప్రభుత్వం మారుతుందని, మహిళా సంఘాల ద్వారా 600 ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేసి ఆర్టీసీ సంస్థకు అద్దెకు అప్పగించి వారి ఆదాయం పెంచేందుకు ప్రణాళికలు తయారు చేశామని అన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు



**తిరుమలాయపాలెం,మహా:** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం , రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో నియోజకవర్గం లోని అన్ని గ్రామంలో నిర్మించడం జరుగుతుందని కాంగ్రెస్ జిల్లా నాయకులు చావ శివరామకృష్ణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని తిమ్మక్కపేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు , ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇల్లు త్వరగా పూర్తయ్యేటట్టు చర్యలు తీసుకుంటున్నారని లబ్ధిదారులు అధైర్య పడవద్దని అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని అన్నారు. నూతనంగా ప్రారంభించబోయే ఇళ్లకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ సిలర్ ,మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్ , మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ ,పత్తి నాగేశ్వరరావు , మాజీ ఎంపిటిసి గుగ్గిల అంబేద్కర్ షేక్ సైదుద్దీన్ ,మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం




**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 18 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు గుండాల మండలంలోని దామెరతోగు గ్రామంలో నేతకాని గుంపులో పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ జి.నరేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆదివాసీ ప్రజలు మావోయిస్టులకు ఎట్టి పరిస్థితుల్లో సహకరించవద్దని తెలిపారు.ప్రజలు ప్రభుత్వానికి సహకరిస్తూ అభివృద్ధి దిశగా పయనించాలని తెలిపినారు.అభివృద్ధిని అడ్డుకునే మావోయిస్టులకు సహకరించవద్దని తెలిపారు. అసాంఘిక శక్తులకు సహకరించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేస్తూ అనవసరంగా కేసులు,జైలు పాలు కావద్దని సూచించారు. వర్షాకాలంలో తమ ఇండ్ల చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అధికంగా మురుగు నీరు చేరడం వలన దోమలు అధికమై డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విషపూరిత జ్వరాల బారిన పడే అవకాశం ఉందని అధికారులు సూచించారు.

## సైనికులకు మద్ధతు దివ్యాంగుల తిరంగ ర్యాలీ

**నేలకొండపల్లి, జూన్ 18 మహా:** దేశ రక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా...యుద్ధం చేసిన సైనికులకు మద్దతు గా తెలంగాణ దివ్యాంగుల జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం తిరంగ ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలో సాయిబాబా దేవాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ, పొట్టిశ్రీరాములు సెంటర్ మీదుగా ఎంపీడీఓ కార్యాలయం నుంచి మార్కెట్ కమిటి' కార్యాలయం వరకు సాగింది. జాతీయ జెండాలను చేత పట్టి నినాదాలు చేశారు. త్రివిధ దళాలకు సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు...త్రివిధ దళాల సత్తాను చాటారని అన్నారు. దేశం అంతా సైనికులకు రుణపడి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘీభావంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు, నాయకులు అల మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, మల్లెబోయిన గోవిందరావు, కొండా హర్ష, తెలంగాణ దివ్యాంగుల జేఏసీ చైర్మన్ పీ.వీ.చలమయ్య, బాకీ రామకృష్ణ, చిర్రా బిక్షం, మద్దెల గురు, వీరన్న. తేజావత్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## మారెమల్ల మృతి పట్ల దత్తాత్రేయ సంతాపం



**కొత్తగూడెం, జూన్ 18 (మహా):** ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రస్తుత భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు మారెమల్ల సుబ్బారావు మృతి పట్ల హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ తన ప్రగాఢ సంతాపం తెలియజేసారు. మారెమల్ల సుబ్బారావు జనసంఘ్ కాలం నుండి సిద్ధాంత నిబద్ధతతో పార్టీ అభ్యున్నతికి కృషి చేశారని, ఎమర్జెన్సీ సమయంలో జైలు జీవితాన్ని గడిరని, వారు నిస్వార్థంగా సేవలందించారని వారి అకాల మృతి తనను తీవ్ర బాధకు గురిచేసిందని దత్తాత్రేయ పేర్కొన్నారు. మారెమల్ల సుబ్బారావు మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని, వారితో తనకున్న సాన్నిహిత్యాన్ని గవర్నర్ దత్తాత్రేయ గుర్తుచేసుకున్నారు. సుబ్బారావు మరణం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు, ప్రత్యేకించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు తీరని లోటని దత్తాత్రేయ వారి సేవలను కొనియాడారు. సుబ్బారావు మృతిపట్ల తన ప్రగాఢ సంతాపాయాన్ని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని, ఈ కష్ట సమయాన ఈ బాధను తట్టుకోవడానికి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు ప్రార్థిస్తున్నట్లు బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు.

# వర్షాలు రాకా.. వ్యాపారాలు లేక

## విత్తన దుకాణాలు వెలవెల

- వాడిపోతున్న మొలకలు.. ఎండిపోతున్న విత్తనాలు
- తీవ్రంగా నష్టపోతున్న రైతులు





**(కూసుమంచి, మహా):** వర్షాలు కురవడం లేదు.. జూన్ మాసం మూడవ వారం కొనసాగుతున్నప్పటీకి పాలేరు నియోజకవర్గంలో వర్షాలు కురవలేదు. అక్కడక్కడ, అప్పుడప్పుడు చిరు జల్లులతో కూడిన వర్షం పడింది. కానీ సాగుకు సరిపడా వర్షం పడకపోవడంతో రైతులు నిరాశతో ఉన్నారు. పంటల సాగు పూర్తిగా నిలిచిపోయింది. ఎక్కడ కూడా రైతులు పంటలను సాగు చేయడం లేదు. పూర్తిగా నిస్పృహలతో ఉండిపోయారు. ప్రతి ఏడాది జూన్ మాసంలో పెద్ద వర్షాలు కురుస్తుంటాయి. మృగశిర కార్తే ప్రారంభం నుంచే సాధారణ వర్షపాతం కంటే ఎక్కువ వర్షపాతం మేర వర్షాలు పడుతుంటాయి. గతేడాది కూడా భారీ వర్షం కురిసింది. కానీ ఈ ఏడాది సాధారణ వర్షపాతం నమోదు కాలేదు. కనీస వర్షం పడలేదు. జూన్ మూడవ వారం వచ్చిన చిన్నపాటి జల్లులు మినహా వరదలు పారే పెద్ద వర్షం పడిన దాఖలాలు లేవు. రోహిణి కార్తె అంటే రోళ్ళు పగిలే ఎండలు మండిపోతాయని పెద్దలు చెబుతుంటారు. ప్రతి ఏడాది కూడా అదే తరహాలో ఎండలు ఉంటాయి. కానీ ఈ ఏడాది రోహిణి కార్తెలో వర్షాలు కురిశాయి.. రోజులు, గంటల తరబడి వర్షాలు పడ్డాయి. దీంతో రైతులు సంతోష పడ్డారు. దుక్కులు దున్నుకున్నారు. పంటల సాగులో నిమగ్నమైయ్యారు. చాలా మంది రైతులు పత్తి విత్తనాలు విత్తారు. చాలా చోట్ల మొలకలు వచ్చాయి. రైతులు సంతోష పడ్డారు. చాలా మంది రైతులు పోటీ పడి విత్తనాలను విత్తారు. ఇక అంతే.. మృగశిర కార్తే వచ్చింది.. వానలు మాయమైయ్యాయి. రోహిణి కార్తే వచ్చి పదిహేను రోజులు అవుతున్న చినుకు వాన పడలేదు. పైగా ఎండలు మండిపోతున్నాయి. గాలి లేక ఉక్కపోత ఉంది. దీంతో పత్తి మొలకలు వాడి పోతుంటే, మొలకలు రానీ గింజలు కుళ్ళిపోతున్నాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వర్షాలు కురవాలని చాలా చోట్ల రైతులు దేవుళ్ళకు పూజలు చేస్తున్నారు. కప్పల పెండ్లి చేస్తు ఊరేగింపు చేస్తున్నారు. ఆంజనేయస్వామికి, గంగమ్మ తల్లికి జలాభిషేకాలు చేస్తున్నారు. వర్షాలు కురవాలని పూజలు చేస్తున్నారు.

### వెలవెలబోతున్న దుకాణాలు..

**జూన్ నెలలో నిండు వర్షాలు కురుస్తుండగా రైతులు వ్యవసాయ సాగులో బిజీబిజీగా ఉండేవారు. విత్తన దుకాణాలు రైతులతో నిత్యం రద్దీగా ఉండేవి. కానీ ఈ ఏడాది జూన్ మూడవ వారం వచ్చిన వర్షాలు కురవకపోవడంతో విత్తనాలు, ఎరువుల దుకాణాలు వెలవెలబోతున్నాయి. సెల్స్ లేక వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారు. కూసుమంచి మండలం మొత్తం 55 దుకాణాలు ఉండగా జూన్ మూడవ వారానికి రూ.2.50కోట్ల బిజినెస్ జరగాల్సిన అవసరం ఉంది. కానీ వర్షాలు లేకపోవడం వల్ల ఇప్పటి వరకు రూ.50లక్షల బిజినెస్ కూడా కాలేదని వ్యాపారులు చెబుతున్నారు. మరి కొద్ది రోజుల్లో వర్షాలు రాకపోతే ఒక వైపు రైతులు, మరో వైపు వ్యాపారులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంది. చూద్దాం వరుణదేవుడు**

## ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**కారేపల్లి, మహా :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సీపీఐ వైరా నియోజకవర్గ ఇంచార్జీ యర్ర బాబు రాష్ట్ర సమితి సభ్యురాలు ఏపూరి లతాదేవి లు డిమాండ్ చేశారు. కారేపల్లి మండలం సూర్యతండా, ఉసిరికాయలపల్లి, సీతారాంపురం మాణిక్యారం, గాదెపాడు గ్రామాలలో సీపీఐ విస్తృత స్థాయి సమావేశాలు బుధవారం నిర్వహించారు. ఈ సమావేశలలో వారు మాట్లాడుతూ కేంద్రం లోని బీజేపీ ప్రజలను పాలిస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ హామీలు అమలు చేయడంలో తాత్సర్యం చేస్తుందన్నారు. హామీల అమలుపై సీపీఐ పోరాటాలు చేస్తుందన్నారు. సీపీఐ కారేపల్లి మండల 17వ మహాసభ ఈనెల 23 తేదిన మాదారం గ్రామంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉంగరాల సుధాకర్, మండల నాయకులు పాపిని సత్యనారాయణ, రాయల రామారావు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు, గుగులోతు మాంగు, భాగం వెంకటేశ్వర్లు చెన్నాశెట్టి భూషయ్య, పాటి అనంతరామయ్య, బానోతు లాల్ సింగ్, బానోతు రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## పున ప్రారంభమైన కొత్తతండా పాఠశాల

**కారేపల్లి, మహా :** విద్యార్థులు లేక మూతబడ్డ సింగరేణి మండలం కొత్త తండా ప్రాథమిక పాఠశాలను బుధవారం మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు పునర్ ప్రారంభించారు. గత రెండు ఏండ్లుగా మూతపడిన ఆ పాఠశాలను ప్రారంభించడానికి ఎంతో జయరాజు కొత్త తండ లో ఇంటింటా సర్వే నిర్వహించి , విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, 15 మంది విద్యార్థులను నూతనంగా పాఠశాలలో ప్రవేశం కల్పించి, వారికి పుస్తకాలు, టై, బెల్టులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ జయరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను, అది కూడా ఇంగ్లీష్ మీడియం లోనే అందిస్తున్నామని, పుస్తకాలు, ఏకరూప దుస్తులు,నాణ్యమైన మధ్యాహ్న భోజనం అన్ని ఉచితంగానే అందిస్తున్నామన్నారు. ప్రతి పిల్లవాడు మా పిల్లవాడుగా భావించి పాఠాలు బోధిస్తామని, దానిని ప్రతి పిల్లవాడు యొక్క తల్లిదండ్రులు గుర్తించి, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిట్టిబాబు, పాపాలాల్ ,శ్యామలాల్, శంకర్, హర్జ్య, బన్సిలాల్, అజ్మీర వీరు నాయక్ , నాగేశ్వరావు, సిఆర్పి రాములు, గ్రామ పెద్దలు, తదితరులు, పాల్గొన్నారు.

## లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శిగా వాంకుడోత్ శేఖర్ నాయక్

**కారేపల్లి, మహా:** లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా కార్యదర్శిగా సింగరేణి మండలం గిద్దెవారిగూడెంతండా చెందిన వాంకుడోత్ శేఖర్ నాయక్ ను నియమితులయ్యారు. లంబడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు దారావత్ గణేష్ నాయక్, జాతీయ అధ్యక్షుడు మూడవత శ్రీనివాస్ నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు ఫుల్ సింగ్ నాయక్, ఆదేశాల మేరకు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీల భాయి నియామక ఉత్తర్వులు అందజేసినారు చేశారు. ఈ సందర్భంగా వాంకుడోత్ శేఖర్ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ వారి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. అనాది నుండి వెనకబడిన తమ జాతిల్లో చైతన్య తీసుకొచ్చి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు. తనకు అవకాశం కల్పించిన ఎల్ హెచ్ పి ఎస్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు జ్యోతిబాయ్, సింగరేణి మండల అధ్యక్షుడు ఆంగోత్ రవి నాయక్ (ఠాగూర్), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు భూక్య కృష్ణ, భూక్యా నవీన్, మాన్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయాలి

**కారేపల్లి, మహా:** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన నిరుపేదలకు అన్యాయం జరుగుతుందని, ఇందిరమ్మ కమిటీల ఆధ్వర్యంలో ఈ జాబితాను రూపొందించడంలో ఆంతర్యం ఏమిటని సింగరేణి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ అన్నారు. ఈ సందర్భంగా షేక్ గౌసుద్దీన్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం ఇల్లు లేని వారికి, కిరాయి గృహాల్లో ఉన్న వారికి కాకుండా ఇందిరమ్మ కమిటీల పేరుతో సింగరేణి గ్రామపంచాయతీ వ్యాప్తంగా అర్హులకు కాకుండా, ఇందిరమ్మ కమిటీలు వారికి అనుకూలంగా ఉన్న వారికే ఇల్లు మంజూరు చేస్తున్నారని అర్హులైన లబ్ధిదారులను పక్కన పెడుతున్నారని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకి నాయకులు పైరవీలు జోరుగా జరుగుతున్నాయి. ముగ్గురు మంత్రులు తక్షణమే స్పందించి మండలంలో అర్హులైన లబ్ధిదారులకే ఇండ్లు మంజూరు చేయాలని, వీటి ఎంపికలో పూర్తి పారదర్శకతను పాటించాలని డిమాండ్ చేశారు. నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయకపోతే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.